# చేనేతకు రాష్ట్ర స్థాయి పురస్కారాలివ్వాలి



**సీఎం చంద్రబాబుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖ**

**ధర్మవరం,జూన్17.అక్షర టైమ్స్:** రాష్ట్రంలోని చేనేత కార్మికులు, కళాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర స్థాయి చేనేత పురస్కారాలివ్వాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారంనాడు ముఖ్యమంత్రికి మంత్రి సత్యకుమర్ యాదవ్ లేఖ రాశారు.ఆంధ్రప్రదేశ్ చేనేత రంగం రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, శ్రీకాళహస్తి, బొబ్బిలి, భట్టిప్రోలు, మదనపల్లె వంటి ప్రాంతాల చేనేత ఉత్పత్తులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత పురస్కారాల ద్వారా ప్రతిభావంతులైన చేనేతలను సత్కరిస్తోంది. ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక పురస్కారాలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. దీంతో చేనేత కార్మికులకు గౌరవం పెరగడంతో పాటు యువతలో ఈ వృత్తిపట్ల ఆసక్తి పెరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు 7న నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రదానం చేయాలి. చేనేతలు, డిజైనర్లు, కళాకారులకు ఇది గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుంది. చేనేత రంగం రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి అమలు చేయాలి అని ముఖ్యమంత్రిని మంత్రి సత్యకుమార్ యాదవ్ లేఖలో కోరారు.కాగా, పద్మశ్రీ అవార్డు గ్రహీత అంజయ్య, ధర్మవరానికి చెందిన జేఆర్ సిల్క్ చీరల సంస్థ యజమాని జింకా రామాంజనేయులు రాష్ట్రంలో చేనేత పురస్కారాలివ్వాలని కోరుతూ సమర్పించిన వినతిపత్రాన్ని కూడా ముఖ్యమంత్రికి పంపినట్లు మంత్రి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి

- నసనకోట ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఇక నుంచి ఇంటర్మీడియట్
- జీ.ఓ విడుదల చేసిన ప్రభుత్వం.. అడ్మిషన్లు ప్రారంభం
- సీఎం, మంత్రులకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు
- మా ప్రాంత విద్యార్థినులకు ఇది వరం లాంటిదన్న సునీత

**అనంతపురం,జూన్17.అక్షర టైమ్స్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలించింది. వెనుకబడిన ప్రాంతమైన రామగిరి మండలంలో విద్యార్థినులకు ఇక నుంచి ఇంటర్మీడియట్ స్థానికంగానే చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్ కు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. రామగిరి ప్రాంతంలో చాలా ఏళ్లుగా పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉండేది. రెసిడెన్షియల్ విద్య లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పదవ తరగతి తర్వాత చదువు మాన్పించే పరిస్థితి కనిపించేది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల రవీంద్ర ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు అవకాశం కల్పించాలని.. ముఖ్యమంత్రి




చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం జీఓ నెం.6ను విడుదల చేసింది. జీ.ఓ ప్రకారం ఈ విద్యాసంత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎంపీసీ-40, బైపిసి-40 సీట్లతో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. 10వ తరగతిలో 5వందలు ఆపై మార్కులు వచ్చిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజెపి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అన్నది ఈ ప్రాంత ప్రజల కల అని అన్నారు. ఇందుకోసం తాము చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. గతంలో విద్యార్థినులు 10వ తరగతి తర్వాత చదువు మానేసే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇప్పటికే ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు చదువుల్లో రాణిస్తున్నారని, పదవ తరగతిలో కూడ మంత్రి మార్కులు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు ఎమ్మెల్యే సునీత సూచించారు.

# నీట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం: ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ



**ధర్మవరం,జూన్17.అక్షర టైమ్స్:** నీట్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణ సౌకర్యమును కల్పిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నీట్ పరీక్ష రాసే విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి పరీక్షా కేంద్రానికి ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం ఉందని తెలిపారు. పల్లె వెలుగు, అల్ట్రా వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సులలో ప్రయాణం చేసే అవకాశం ఉందని తెలిపారు. తప్పనిసరిగా విద్యార్థులు హాల్ టికెట్ చూపించితేనే ఉచిత ప్రయాణమునకు అవకాశం ఉంటుందని తెలిపారు. అవసరమైతే అదనపు ప్రత్యేక బస్సులను పరీక్షా కేంద్రం వద్ద సూపర్వైజర్ల నియామకం కూడా కలదని తెలిపారు. బస్సు స్టేషన్లో హెల్ప్ డిస్కులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు పునాదివేయాలని తెలిపారు.

# రిలీవ్ కానీ ఉపాధ్యాయులను తప్పక రిలీవ్ చేయాలి



- ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి

**అనంతపురం,జూన్17.అక్షర టైమ్స్:** గత ఏడాది బదిలీలలో బదిలీ కాబడి ఇంతవరకూ రిలీవ్ కాని వారు వివిధ కేటగిరీలలో దాదాపు 160కి పైబడి జిల్లాలో ఉపాధ్యాయులు ఉన్నారని వారిని తక్షణమే రిలీవ్ చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిలీవర్ లేకపోతే అకడమిక్ చివరి తేదీ ఏప్రిల్ 23 న తప్పక రిలీవ్ చేయాలి. చివరి పని దినం రోజు కొత్త పాఠశాలలో చేరినప్పటికీ మరీ జూన్ లో అక్కడికే రావాలని అధికారులు అంటున్నారని రిలీవ్ కాని ఉపాధ్యాయులు వాపోతున్నారు. రిలీవ్ చేయకపోతే బదిలీలు జరిపి ఏమి లాభం అని అంటున్నారు. డీఎస్సీ ద్వారా నియామకం అయిన వారు వచ్చిన వెంటనే రిలీవ్ చేస్తామని అన్నారు. కానీ పెడచెవిన పెట్టారు. ఫ్యామిలీ ఒక చోట పిల్లలు ఒక చోట ఉద్యోగం ఒక చోట న్యాయపరంగా బదిలీ కాబడి రిలీవ్ చేయకపోవడం అన్యాయమని అంటున్నారు. దయచేసి రిలీవ్ చేయాలని కోరుతున్నారు. అలాగే పాఠశాలలు ప్రారంభం అయ్యాయి పుస్తకాలు వచ్చాయి కొన్ని తరగతులకు పాఠ్యాంశాలు కొద్దిగా మారాయి. మారిన పుస్తకాలు ఉపాధ్యాయులు చదువుకొని బోధించడానికి ప్రతి ఉపాధ్యాయునికి తన సబ్జెక్ట్ లో ఒక టేబుల్ కాపీ అధికారులు సరఫరా చేయడం లేదు. మరి కొత్త పాఠ్యాంశాలు బోధించాలంటే ఉపాధ్యాయులకు తన దగ్గర తప్పకుండా పాఠ్యపుస్తకం ఉండాలి. ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులకు ఒక పుస్తకం ఇవ్వకపోవడం అన్యాయమని తప్పకుండా టేబుల్ కాపీ సరఫరా చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి డిమాండ్ చేశారు.

# మంత్రి సత్య కుమార్ చొరవతో సాయి నగర్ డ్రైనేజీ సమస్య పరిష్కార దిశగా కీలక చర్యలు

- అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన హరీష్ బాబు
- సాయి నగర్ డ్రైనేజీ సమస్యపై ఆర్టీసీ--ఆర్ అండ్ బి డ మున్సిపల్ అధికారులతో సంయుక్త పరిశీలన
- సాయి నగర్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వేగవంతమైన చర్యలు
- ప్రజలకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి : హరీష్ బాబు



**ధర్మవరం,జూన్17.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలోని సాయి నగర్ ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్య పరిష్కార దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. సాయి నగర్‌లోని సుమారు 30 ఇళ్లకు సంబంధించి ఇటీవల నూతనంగా డ్రైన్స్ నిర్మించబడినప్పటికీ, ఆ డ్రైన్స్‌లోని మురుగు నీరు సక్రమంగా వెళ్లడానికి అవసరమైన కనెక్టివిటీ లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి కొత్త డ్రైనేజ్ లైన్‌ను తీసి, బస్టాండ్ సమీపంలోని ఇరిగేషన్ కాల్వకు అనుసంధానం (ఇంటర్‌లింక్) చేయాల్సిన అవసరం ఉందని ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పర్యటన సందర్భంగా సాయి నగర్ ప్రాంతానికి చెందిన పలువురు నివాసితులు మంత్రి ని కలిసి తమ సమస్యను ప్రత్యక్షంగా వివరించి విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, దీనిని అత్యవసరంగా పరిగణించి ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుకి, అలాగే ఆర్టీసీ అధికారులు, ఆర్ అండ్ బి మరియు మున్సిపల్ అధికారులకు తక్షణ పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బుధవారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్



హరీష్ బాబు, ఆర్టీసీ ఏఈ రామాంజనేయులు, డిఈ ఈశ్వరప్ప, ధర్మవరం ఆర్టీసీ డిఎం సత్యనారాయణ, ఆర్ అండ్ బి జేఈ సుబ్రహ్మణ్యం మరియు మున్సిపల్ ఈఈ సాయి కృష్ణ, డిఈ ప్రభాకర్ దాస్, లతో కలిసి సాయి నగర్‌లో నూతనంగా నిర్మించిన డ్రైన్స్‌ను పరిశీలించారు. అనంతరం డ్రైనేజీ కనెక్టివిటీకి కీలకమైన ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త డ్రైనేజ్ లైన్ ఎక్కడి నుంచి ఎలా తీసుకెళ్లాలి, ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురవుతాయి అనే అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ఈ డ్రైనేజీ కనెక్టివిటీ పనులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. అలాగే ఆర్టీసీ మరియు మున్సిపల్ అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుని, సాంకేతిక మరియు పరిపాలనా అంశాలను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని హరీష్ బాబు కోరారు. సమస్య పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ప్రజల ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే స్పందించడం ఈ ప్రభుత్వ ప్రత్యేకత అని హరీష్ బాబు పేర్కొన్నారు. సాయి నగర్ డ్రైనేజీ సమస్య కూడా త్వరలో శాశ్వత పరిష్కారం పొందేలా కృషి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిజెపి నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, ఆకులేటి భాస్కర్, పోతుకుంట రాజు, కుంచెపు నారప్ప, పూలకుంట్ల మహేష్, రమేష్, ప్రదీప్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30న విజయవాడ ధర్నా కు తరలిరండి




**పుట్లూరు,జూన్17.అక్షర టైమ్స్:** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపునిచ్చారు. అనంతపురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో రైతు సంఘం, కౌలు రైతు సంఘాల జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రుణమాఫీ, ఉచిత పంటల బీమా, రైతు ఆత్మహత్యల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, గిట్టుబాటు ధర హామీ చట్టం, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట నష్టపరిహారం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. చెన్నప్ప యాదవ్, కౌలు రైతు సంఘం నాయకులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్వారీ లీజుల్లో వడ్డెరలకు ప్రాధాన్యం - పుట్టపర్తిలో అవగాహన సదస్సు

- వడ్డెర సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట..
- పాల్గొన్న వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు


**పుట్టపర్తి,జూన్17.అక్షర టైమ్స్:** వడ్డెర కులస్తుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.92 అమలుపై బుధవారం పుట్టపర్తిలో విస్తృత స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. గణేష్ సర్కిల్ సమీపంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వడ్డెర సంఘ నాయకులు, కుల పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సదస్సులో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి ఎస్. అమీర్ బాష మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు క్వారీ లీజుల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించిందన్నారు. జీవో-92 ద్వారా వడ్డెర సహకార సంఘాలకు అవకాశాలు పెరుగుతాయని, క్వారీ లీజుల కేటాయింపులో పారదర్శక విధానాన్ని అనుసరిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని వడ్డెర యువత ఆర్థికంగా ఎదగాలని సూచించారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జి. రాజేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ వడ్డెర కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం సామాజిక, ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. సహకార సంఘాల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై అధికారులు సమగ్ర వివరణ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్, ఎంఎస్ఎంఈ అధికారులు పాల్గొని వడ్డెర సహకార సంఘాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సంఘాల ద్వారా ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, వ్యాపార అవకాశాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు మాట్లాడుతూ వడ్డెర కులస్తుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. జీవో-92 అమలుతో వడ్డెర కుటుంబాల జీవనోపాధి మరింత మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమప్ప, ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు,






పెనుకొండ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు శ్రావణి పల్లవ రాజు, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమరనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ చారిత్రాత్మక అవకాశాన్ని ప్రతి వడ్డెర కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సదస్సుకు హాజరైన వడ్డెర సంఘ నాయకులు, కులస్తులు క్వారీ లీజుల కేటాయింపు, సహకార సంఘాల ఏర్పాటు, అర్హత నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జీవో-92 అమలుతో వడ్డెర కులస్తులకు స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికంగా బలోపేతం కావడానికి మార్గం సుగమమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అర్బన్ సీఐ జయ నాయ క్ సేవలు చిరస్మరణీయం: జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యు డు బి వెంకట రమణ



**రాయదుర్గం,జూన్17.అక్షర టైమ్స్:** రాయదుర్గంలో అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి, బదిలీపై వెళుతున్న జయ నాయక్ సేవలు ఎనలేనివని, వారి హయాంలో రాయదుర్గం ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యు డు వెంకటరమణ బాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీఐ జయ నాయక్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడమే కాకుండా, అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి సత్వర న్యాయం జరిగేలా ప్రత్యేక చొరవతీసుకున్నారని కొనియాడారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో, అణగారిన వర్గాల రక్షణలో వారు చూపిన నిబద్ధత అభినందనీయమన్నారు.రాయదుర్గం పట్టణంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతమైన పోలీసింగ్ అందించారని పేర్కొన్నారు. వారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, వారి స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# నగరంలో మూసివేసిన ఎస్సీ హాస్టల్ ను ఓపెన్ చేయాలి

**- ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**

**- పాతబడిన హాస్టల్ భవనాలు మార్చి నూతన భవనాలు నిర్మించాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**




**అనంతపురం,జూన్17.అక్షర టైమ్స్:** ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 2500 నుంచి 3000 రూపాయలకు పెంచాలని ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం నగర నడిబొడ్డున దివ్యశ్రీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టలను మూసివేసి దాదాపు పది సంవత్సరాల పైబడి కావస్తుంది. ఆ హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించి తక్షణమే మూసివేసిన హాస్టల్ను తెరవాలని డిమాండ్ చేశారు ఆ హాస్టల్ తెరవడం వల్ల దాదాపు 500 నుంచి 800 విద్యార్థులకు వసతులు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమో గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం మేన్యు బాగా ఉంది పెంచామని హంగులు ఆర్భాటాలు చేసుకుంటున్నారు. కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు ఏ మాత్రం కూడా పెంచలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు నెలకు 1200 రూపాయలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నెలకు 1600 రూపాయలు బడ్జెట్ కేటాయిస్తే 30 రోజుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు పెట్టడానికి ఏమాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు తక్షణమే మెస్ ఛార్జీలు 2500 నుంచి 3000 రూపాయలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జైల్లో ఉన్నటువంటి ఖైదీలకు ఏమో రాష్ట్ర బడ్జెట్లో రోజుకు నూరు రూపాయలకు పైగా కేటాయిస్తున్నారు కానీ ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్నటువంటి విద్యార్థులకు రోజుకు 53 రూపాయల కేటాయించడం బాధాకరమని మండిపడ్డారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్లు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటున్నటువంటి పరిస్థితి వాటిలో కూడా మౌలిక వసతులు లేక ఇబ్బందులు పట్టుకున్నటువంటి పరిస్థితి జిల్లాలో ఏర్పడిందని పేర్కొన్నారు తక్షణమే నిధులు కేటాయించి విద్యార్థులకు నీటి సౌకర్యం కానీ కరెంటు సౌకర్యం కానీ ఉండడానికి బస్సులు కానీ బాత్రూములు గాని టాయిలెట్లు గాని పరిశుభ్రత పాటించి విద్యార్థులకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ కామాటి ట్యూటర్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ వంశీ, చందు, మంజునాథ్, ఉమా మహేష్, నవీన్, నగర నాయకులు నాని, సుశ్రీత్, బాబ్జాన్, కార్తీక్, యశ్వంత్, జయంత్, మనోహర్, సురేష్, రాము, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే వైసీపీ నిరసనలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**- అర్బన్ టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతల సమావేశం**

**- ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షుడుపూల నాగరాజు, కార్యదర్శి శ్రీధర్ చౌదరి**

**- ఈనెల 19న 10వేల మందితో రెండేళ్ల పాలనలో జిల్లా స్థాయి సమావేశం.. ఎమ్మెల్యే**

**- మా కార్యకర్తలనే మాపై ఉసిగొల్పుతున్నారు.. అధ్యక్షుడు పూలనాగరాజు**




**అనంతపురం,జూన్17.అక్షర టైమ్స్:** కూటమి రెండేళ్ల పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే.. ఉనికి కోసమే వైసీపీ నాయకులు నిరసనలు చేస్తున్నారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. 3వ బుధవారం సందర్భంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరితో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు. ఈనెల 19న నిర్వహించబోయే జిల్లా స్థాయి సమావేశం, గత రెండు బుధవారాల్లో జరిగిన సమావేశాల్లోని అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మొదటి బుధవారం యూనిట్, రెండవ బుధవారం క్లస్టర్ ఇన్ ఛార్జిల సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. 3వ బుధవారం రోజు జరిగిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశం గురించి చర్చించామన్నారు. ఈనెల 25 నుంచి ఆగష్టు 10వ వరకు 45రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలో 25లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. పుట్టపర్తిలో యుద్ధవిమానాలు తయారు చేసే పరిశ్రమ వచ్చిందన్నారు. లక్ష కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని ఇది జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈనెల 19న రెండేళ్ల పాలనలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి 10వేల మంది తరలి రానున్నట్టు తెలిపారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. గతంలో పని చేశాం.. ఇప్పుడు చేయమంటే కుదరదని.. ఎవరైతే కష్టపడుతారో వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. వైసీపీ నాయకులు తమ ఉనికి కోసమే నిరసనలు చేస్తున్నారన్నారు. టీడీపీలో కొందరు కార్యకర్తల మానసిక పరిస్థితిని తమకు అవకాశం మార్చుకుంటూ మాపై ఉసిగొల్పుతున్నారన్నారు. ఇలాంటి నీచ సంస్కృతి వైసీపీకి మాత్రమే ఉందన్నారు. గత ఐదేళ్లు మనం పడిన కష్టాన్ని ఎవరూ మర్చిపోవద్దని సూచించారు. ఈనెల 19న జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని నాగరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, ఉమర్ ముక్తియార్, సిమెంట్ పోలన్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, చల్లా లక్ష్మీప్రసాద్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు కృష్ణకుమార్, దబ్బర కుమారస్వామి నాయుడు, కంఠాదేవి, భూలక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జ్ లు సరిపూటి రమణ, డిష్ నాగరాజు,గోపాల్ గౌడ్, దళావాయి రమాదేవి, వన్నురప్ప, చేపల హరి, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, కృష్ణం రఘు, కాయగూరల శ్రీధర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, ఓల్డ్ టౌన్ శివాలయం కమిటీ చైర్మన్ పాలాది పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి మండల జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో యోగ శిక్షణ తరగతులు







**హిందూపురం,జూన్17.అక్షర టైమ్స్:** లేపాక్షి మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో టీచర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహించారు. కొండూరు కల్లూరు పులమతి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. గత సంవత్సరం కంటే ఈసారి పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రజలు పాల్గొనే విధంగా అన్ని ప్రాంతాల్లో యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యోగ అభ్యసించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని చిన్న వయసులోనే యోగ అలవర్చుకోవడం వల్ల జీవితాంతం ఆరోగ్యంగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది యోగా శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ నగర్ గ్రామ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన టీ జీ ఎమ్ డీ సీ చైర్మన్

బాల్కొండ (భూమేశ్వర్) **జూన్17.అక్షర టైమ్స్:** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ సర్పంచ్, మరియు ఎం పీ టీ సీ ఏనుగుల లక్ష్మి,గత పది సంవత్సరాలుగా కిసాన్ నగర్ గ్రామానికి సేవలు అందిస్తూ,ఇటీవల ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు రాజేశ్వర్ గౌడ్, సర్పంచ్ రామరాజు గౌడ్ లను టీ జీ ఎమ్ డీ సీ చైర్మన్ అనిల్ కుమార్ పరామర్శించారు.ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సట్ల ప్రవీణ్, డీ సీ సి ఉపాధ్యక్షుడు చాట్ల నరేష్, డీ సీ సి డెలిగేట్ తమ్మీ కపిల్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనికరం గంగాధర్, సీనియర్ నాయకులు రవీందర్,భూపి రెడ్డి,లక్ష్మి నారాయణ,నరేశ్, సవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెనకచెర్లడ్యాంలో విద్యా విప్లవానికి బీఎస్ గ్రూప్ శ్రీకారం



**పామిడి/గార్లదిన్నె,జూన్17.అక్షర టైమ్స్:** గార్లదిన్నె మండలోని పెనకచెర్ల డ్యాం గ్రామంలో అత్యాధునిక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు బీఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ డి. హైదర్ వలి తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధి కల్పించాలనే లక్ష్యంతో ఈ విద్యా సంస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా అనాథ పిల్లలకు ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సెంట్రల్ సిలబస్ అమలులో ఉందని, త్వరలో అన్ని తరగతులకు విస్తరిస్తామని తెలిపారు. విశాలమైన స్థలం నందు ప్రశాంతమైన వాతావరణంలో నిర్మించిన మా బిఎస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్, డ్రోన్ ల్యాబ్‌లు, 24 రకాల క్రీడలు, స్విమ్మింగ్, వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు.గార్లదిన్నె పరిసర 30 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రకృతి ఒడిలో నిర్మిస్తున్న 'విజ్డమ్ సిటీ-ద్వారా విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యావాతావరణం అందించడమే మాలక్ష్యమని డాక్టర్ హైదర్ వలి తెలిపారు.

# గార్లదిన్నెలో సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ

**- కోటంక,మర్తాడు,గార్లదిన్నె,శిరివరం,కనంపల్లి రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ..**




**పామిడి/గార్లదిన్నె,జూన్17.అక్షర టైమ్స్:** గార్లదిన్నె మండలంలోని కోటంక, మర్తాడు, గార్లదిన్నె, శిరివరం, కనంపల్లి గ్రామాల రైతుసేవా కేంద్రాల్లో సబ్సిడీ వేరుశెనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీ బ్యాంకు జిల్లా చైర్మన్ ముంకిమడుగు కేశవరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.కే-6 రకం వేరుశెనగ విత్తన కాయలు 30 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.3,060 కాగా, రూ.1,224 సబ్సిడీ పోగా రైతులు రూ.1,836 మాత్రమే చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా మూడు బ్యాగులు అందజేస్తామని తెలిపారు..అలాగే ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద ఎల్ఆర్‌జీ-105, ఎల్ఆర్‌జీ-133-33 రకాల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీలుగ విత్తనాల పంపిణీ కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పాండురంగనాయకులు, గుత్తా హరి, రామకృష్ణ, శ్రీనివాసులు, వెంకటేశు, ఏఈవో హరి, రైతుసేవా కేంద్రం సిబ్బంది నాగలత, ఉషా తదితర రైతులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, సామాజిక బాధ్యతలపై అవగాహన

**- డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని ఆటో డ్రైవర్లకు సూచన**

**- ఆరోగ్యం, కుటుంబ విలువలు, రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన**







**ముదిగుబ్బ,జూన్17.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బమండలం లోని స్థానిక ఆర్‌డీటీ ఫీల్డ్ కార్యాలయంలో ఆర్‌డీటీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల కోసం ఒకరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పిల్లల విద్య, మానవ విలువలు మరియు సామాజిక బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రహదారి నియమాలను ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యుల ఆరోగ్యం, పిల్లల విద్యాభివృద్ధిపై శ్రద్ధ వహిస్తూ సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారి వరప్రసాద్ రావు, ముదిగుబ్బ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సహాయ ఉప పరిశీలకుడు భాస్కర్ నాయక్, బత్తలపల్లి ప్రాంతీయ సంచాలకుడు హనుమంతప్ప, ఏటీఎల్ కృష్ణ, సమన్వయకర్తలు పర్వీన్, కీర్తి, శ్రీరాములు తదితరులు హాజరై డ్రైవర్లకు మార్గనిర్దేశం చేశారు. ముదిగుబ్బ మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డ్రైవర్లలో రోడ్డు భద్రత, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలో భాగంగా - రక్తదాతలకు చిరు జ్ఞాపకం అందజేత : రజనీ ట్రస్ట్





**ధర్మవరం,జూన్17.అక్షర టైమ్స్:** పట్టణానికి చెందిన కన్నా వెంకటేష్ మాట్లాడుతూ రజిని ట్రస్ట్ రెండో వార్షికోత్సవం సందర్భంగా రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణ ప్రజలు సహకారంతో ముఖ్య అతిథులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సభ్యులు, రిటైర్డ్ అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకరపు నరసింహులు, అడ్వకేట్ సుమలత, తాడిపత్రి సేవా బ్లడ్ బ్యాంక్ వారి సిబ్బంది సమక్షంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 29 మంది రక్తదానం చేసి విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు అలాగే రక్తదాతలకు జ్ఞాపకం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు కేత లోకేష్ చంద్రశేఖర్ రెడ్డి, జయ ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు